

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 14 | జూన్ | 2023 | పేజీలు : 8


# హెల్త్ హబ్‌గా తెలంగాణా



- ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ లక్ష్యం
- అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలు
- విప్లవాత్మక కార్యాచరణతో వైద్య రంగం బలోపేతం
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు
- కంటి వెలుగు అద్భుతం
- నేటి వైద్యారోగ్య దినోత్సవం విజయవంతం చేయండి
- ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు

**ఖమ్మం, జూన్ 13(మనం బ్యూరో) :** సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణా హెల్త్ హబ్ గా మారిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరగనున్న వైద్యారోగ్య దినోత్సవం విజయవంతాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ నామ పార్టీ శ్రేణులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. కేంద్రం సహాకరించక పోయినా సొంత నిధులతో రాష్ట్ర వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నారని అన్నారు. వైద్య , ఆరోగ్య రంగంలో కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణా శరవేగంగా దూసుకుపోతోందని అన్నారు. ప్రభుత్వ దవాఖానాలు అత్యా ధునిక సాంకేతిక పరికరాలు, నిపుణులైన డాక్టర్లతో ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రులు , ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పడకేసిన వైద్య రంగం స్వరాష్ట్రంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సీఎం కేసీఆర్ నిర్దేశకత్వంలో తీసుకున్న విప్లవాత్మకమైన చర్యలు కారణంగా ప్రజా వైద్యంపై ప్రజల్లో విశ్వాసం నింపింద న్నారు. నేడు అధునాతన ప్రభుత్వ అస్పత్రుల్లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. మెరుగైన వైద్య సేవలకు గాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అవార్డులు, రివార్డుల పంట పండిస్తుందని అన్నారు. తన్నీరు హరీశ్ రావు ఆ శాఖ మంత్రి పదవి చేపట్టిన తర్వాత వైద్య రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలకు తెరలేచిందని అన్నారు.

నిమ్స్ విస్తరణకు ప్రభుత్వం రూ. 1,571 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కేసీఆర్ కిట్ తో గర్భిణీ లకు ఎన్నో ప్రయోజ నాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వంద శాతం ప్రసవాలు ప్రభుత్వ దవాఖానాల్లోనే జరుగు తున్నాయని అన్నారు. బస్తీ దవాఖానాలు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను తలపింపజేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితంగా మాతా శిశు మరణాలు బాగా తగ్గిపోయా యని అన్నారు. అమ్మఒడి పథకం కింద రాష్ట్రంలో 300కు పైగా వాహనాలున్నాయని అన్నారు. ఇవి నిత్యం వేల మంది గర్భిణీలకు సురక్షిత ప్రయాణం కల్పిస్తూ రవాణా ఖర్చును తగ్గిస్తున్నాయని నామ అన్నారు. మరో వైపు రాష్ట్రంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం ఒక చరిత్ర అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో ఈ తొమ్మిదేళ్లలో 20 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటుతో మొత్తం వాటి సంఖ్య 25 కి పెరిగిందని నామ అన్నారు. 2014లో 5 ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 25కి పెరగడం కేసీఆర్ అద్భుత ప్రతిభా పాలనకు నిదర్శనమని అన్నారు.ఫలితంగా మెడికల్ సీట్లు కూడా విపరీతంగా 2లో..

# మహిళలకు ప్రభుత్వం చేయూత

## మహిళా సాధికారత దిశగా చర్యలు

## మహిళా సంక్షేమ దినోత్సవంలో కలెక్టర్ విపి గౌతమ్





**ఖమ్మం, జూన్ 13(మనం బ్యూరో):** మహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకొని చేయూత నిస్తుందని, సమాజం వారికి సమాన అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. అంగన్వాడీ వర్కర్ల ను అంగన్వాడీ టీచర్లుగా పిలవడంతో వారి గౌరవం పెరిగిందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు 300 శాతం పెరిగినట్లు ఆయన తెలిపారు. నగర కార్పొరేషన్ లో 36 మంది మహిళా కార్పొరేటర్లు ఉన్నట్లు, ఇది 50 శాతానికి మించి ఉందని ఆయన తెలిపారు. నిర్ణయాత్మక పదవుల్లో మహిళలు ఉండాలని, మహిళలు సమస్యలు, బాధలు త్వరగా అర్థం చేసుకుంటారని ఆయన తెలిపారు. ఐఏఎస్ లలో టాప్ 3 స్థానాల్లో మహిళలే ఉన్నట్లు, సామాజిక చేయూత అందిస్తే 33 శాతం కాకుండా 50 నుండి 60 శాతం మహిళలే ఉంటారన్నారు. 70 వేల మందికి వితంతు, ఒంటరి మహిళ లకు ఆసరా 2లో..

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పధకాలు మణిహారాలు

- కొత్తగూడెం ఎంఎల్‌ఏ వనమా వెంకటేశ్వరరావు
- మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకగా దశాబ్ది వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం. జూన్ 13 (మనంప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మణిహారాలని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం చుంచుపల్లి మండలం. ఎన్కే నగర్లో నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు లేకపోతే ఈ సృష్టే లేదని చెప్పారు . మహిళల కోసం ప్రత్యేకంగా తెలంగాణ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడిలు ప్రతి మారు మూల గ్రామానికి వెళ్లి సేవలందిస్తున్నారని చెప్పారు . సఖి కేంద్రం ద్వారా మహిళలకు ఆలంబనగా నిలుస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు . మహిళలదే రాజ్యమని కొత్తగూడెం నియోజకవర్గంలో నలుగురు మహిళలను యంపిపిలు చేశామని చెప్పారు . రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సాధికారిత అభ్యున్నతి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు . బాలల ఎదుగుదల అంగన్వాడీ కేంద్రాల నుండే ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మారుమూల జిల్లాలో అంగన్వాడీ సిబ్బంది అద్భుతంగా సేవలు అందిస్తున్నారని అభినందించారు . రాష్ట్ర ఏర్పాటు తదుపరి అంగన్వాడి ఆయా పోస్టును టీచరుగా మార్చినట్లు చెప్పారు . జిల్లాలో రక్తహీనతతో భాదపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు 1030 అంగన్వాడి కేంద్రాల్లో చిరుదాన్యాలతో ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో వెయ్యి ఎకరాల్లో రైతులు చిరుదాన్యాల సాగు చేపట్టినట్లు చెప్పారు . చిరుదాన్యాల ఆహారం అందించిన కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య పరిస్థితులపై బేస్లైన్ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. అంగన్వాడీ ద్వారా లబ్ధిపొందిన లబ్దిదారులు వారి మనోభావాలను చాలా చక్కగా 2లో..

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకండి

## – జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె అభిమన్యుడు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (మనంప్రతినిధి) :** నకిలీ విత్తనాల విషయంలో జిల్లాలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి కే అభిమన్యుడు రైతులకు సూచించారు మధ్యవర్తులు దళారులు నకిలీ విత్తన వ్యాపారులు గ్రామాలలో గ్రామ రైతును ఆసరాగా చేసుకొని రైతులను నమ్మించి మోసం చేస్తారని ఈ మోసాలకు గురికాకుండా ఆదికృత లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అభిమన్యుడు సూచించారు. ప్రతి విత్తనాల విషయంలో కొంతమంది దళారులు యూట్యూబ్ వీడియోలు ద్వారా రకరకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని ఈ యూట్యూబ్ వీడియోలు నమ్మి కొన్ని కంపెనీ విత్తనాలకు డిమాండ్ క్రియేట్ చేసి ఆ విత్తనాలను మార్కెట్లో తాత్కాలికంగా బ్లాక్ చేసి అధిక రేట్లు అమ్మే అవకాశం ఉందని ఈ విషయాన్ని రైతులు గమనించాలని అభిమన్యుడు సూచించారు. ఇలాంటి పరిస్థితులను రైతులు ఎదుర్కొన్నట్లయితే తక్షణమే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు దృష్టికి కానీ పోలీసులు దృష్టికి కానీ తీసుకువెళ్లాలని అభిమన్యుడు కోరారు ప్రతి విత్తనం జి ఈ ఏసి అప్రూవల్ 'బిజీ' 2 విత్తనం మాత్రమే కొనుగోలు చేయాలని గ్రామాలలో వచ్చి విత్తనాలు అమ్మే వారిని నమ్మవద్దని లూజు తెల్ల గుడ్డ సంచిలో ఉన్న విత్తనాలు కొనకూడదని అభిమన్యుడు సూచించారు. పొరుగు జిల్లాల నుంచి తీసుకొచ్చిన నకిలీ విత్తనాలు మన జిల్లాలో ప్రవేశించే అవకాశం ఉందని వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మే ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారని, కొంతమంది రైతులు ఆంధ్ర ప్రాంతం నుండి ఆన్లైన్లో బుక్ చేసుకుని మోసపోతున్నారని కనుక జిల్లా రైతులు జాగ్రత్త వహించాలని అభిమన్యుడు రైతులను కోరారు. నకిలీ విత్తన వ్యాపారం చేసే వారిపై పీడీ యాక్ట్ క్రింద క్రిమినల్ చర్యలు తీసుకుంటారని, జిల్లాలో తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామని డివిజన్ స్థాయి అధికారులతో ఇంటర్నల్ స్క్వాడ్, మండల స్థాయి అధికారులు మండలాలలో క్వాలిటీ కంట్రోల్ ఇన్స్పెక్టర్గా వ్యవహరిస్తారని, అంతర్రాష్ట్ర సరిహద్దులలో చెక్పోస్టుల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించటం జరిగిందని జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ 72888 94276 మరియు 72 888 94213 నెంబర్లకు కాల్ చేసి నకిలీ విత్తనాల సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. జిల్లాలో రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత, చాలు పదును వర్షం అంటే 50 నుండి 60 ఎం ఎం నల్ల రాగం నెలలో 60 నుండి 70 ఎంఎం వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే విత్తనాలు వేసుకోవాలని, పొడి దుక్కులలో ఎట్టి పరిస్థితుల్లో విత్తనాలు నాటొద్దని ఆయన రైతులకు సూచించారు. జిల్లాలోని 21 ప్రాథమిక వ్యవసాయ సహకార సెంటర్లలో 65 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తెలుసుకోవాలని రసాయనక ఎరువుల ఖర్చులు తగ్గించుకోవాలని అభిమన్యుడు రైతులను కోరారు.

# రెవెన్యూ శాఖ నిర్లక్ష్య ధోరణి

## ఖండించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్

**మణుగూరు, జూన్ 13 (మనం న్యూస్) :** మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశం లో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ మణుగూరు రెవిన్యూ శాఖ అధికారులు విద్యార్థుల పట్ల సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రెవిన్యూ శాఖ అధికారులు కులం, నివాస,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు విద్యార్థులను, సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు ఇక సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే గాక సర్టిఫికెట్లు ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని పైరవి లు ,పైసలు ఇవ్వకపోతే సర్టిఫికెట్లు ఇవ్వకుండా చెప్పులు అరిగేలా వివిధ కారణాల పేరుతో తిప్పుతున్నారు అని కొందరు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. మండల కార్యాలయం మొత్తం బిఆర్ఎస్ పార్టీ నాయకుల గుప్పిట్లో ఉందని వారు చెప్పిన వారికే ఎటువంటి ఆంక్షలు లేకుండా సర్టిఫికెట్లు అందుతున్నాయి తప్ప మిగతా వారికి దక్కడం లేదని దీంతో సమయానికి సర్టిఫికెట్లు అందక విద్యార్థులు ఉద్యోగాలను ప్రజలు ప్రభుత్వ పథకాలను కోల్పోతున్నారని తెలిపారు. తాసిల్దార్ లేని సమయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుండి వి ఆర్ ఏ మరియు కిందిస్థాయి



సిబ్బంది వరకు అవినీతికి పాల్పడుతు సామాన్య ప్రజల పట్ల దురుసుగా, నిర్లక్షంగా ప్రవర్తిస్తున్నారు తక్షణమే కార్యాలయం లోని సిసి టివి ఫుటేజీ పరీక్షంచండి ధరకస్తూ దారుల కంటే ఎవరు ప్రభావితం చేస్తున్నారు, అన్లైన్ చేసిన నిముషాల్లో సర్టిఫికెట్ లు ఎవరికి జారి అవుతున్నాయి అని గమనించి వీరిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ సమావేశం లో టిపిసిసి సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ చందా సంతోష్ కుమార్, నియోజకవర్గ కో–ఆర్డినేటర్ కాటీబోయిన నాగేశ్వరావు,నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,వజ్జ మహేష్, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మహిళకు అత్యుత్తమ పురస్కారం

**దమ్మపేట, జూన్ 13 (మనం న్యూస్) :** దమ్మపేట మండలానికి చెందిన ఐ సి డి ఎస్ పి ఓ సేవలందిస్తున్న దర్శి కనకదుర్గ ఉత్తమ ఉద్యోగి గా కలెక్టర్ అనుదీప్ మరియు వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు ఐసిడిఎస్ టీచర్గా సూపర్వైజర్ గా పదోన్నతులు పొందుతూ పిఒగా అత్యుత్తమ పురస్కారాన్ని



అందుకున్నందుకు గాను దమ్మపేట గ్రామానికి పేరు తెచ్చిన మహిళగా గుర్తింపు పొందడం జరిగింది. ఈ పురస్కారాన్ని అందుకున్న ఆమెకు పలువురు ప్రశంసలు తెలియజేశారు వారిలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

**ములకలపల్లి ,జూన్ 13 (మనం న్యూస్):** మండల పరిధిలోని మొగరాలగుప్ప ప్రాథమిక పాఠశాల లో హెచ్ఎం నెహ్రూ ఆధ్వర్యంలో ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిబాబు, సుధీర్ విద్యా కమిటీ ఛైర్మన్ కీసరి రామరాజు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రభుత్వం చేయూత

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్లు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళ్యాణలక్ష్మి క్రింద 45 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చినట్లు ఆయన అన్నారు. ఈ పథకంతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 45 గురుకులాల్లో 19113 మంది బాలికలు చదువుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందిస్తూ అనీమియా నివారణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం అమలుచేస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పాలు, గుడ్డుతో పౌష్టికాహారం అందించడంతో పాటు, పుట్టిన పిల్లలు ఎదుగుదలకు బాలామృతం ప్లస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు. ఆసుపత్రులలో వంద శాతం ప్రసవాలు జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాలు మన జిల్లాలో 30 నుంచి 70 శాతానికి పెరిగాయని అన్నారు. ఆడపిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా షీ టీం బృందాలను ఏర్పాటు చేసి, ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర నిఘా పెట్టిందని అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ, జనాభాలో సగభాగం మహిళలు ఉన్నట్లు, ముదితలు నేర్వగా లేని విద్య లేదే ఇలలో అని పెద్దలు అన్నట్లు ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. పట్టుదలతో ఏ కార్యక్రమం అయిన మహిళలు విజయవంతం చేస్తారన్నారు. పాఠశాలల రూపురేఖలు మార్చినట్లు, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మహిళలను గౌరవించిన రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆసరా పెన్షన్లు, షీ టీమ్స్, భరోసా కేంద్రాలు ఏర్పాటుతో, తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ గా ఉందని అన్నారు. కార్యక్రమంలో రఘునాథపాలెం మండల కేంద్ర స్వేచ్ఛ స్వయం సహాయక సంఘానికి రూ. 2.30 కోట్ల బ్యాంక్ లింకేజీ ఋణ చెక్కును, పీఎంఎఫ్ఎంఇ క్రింద 30 శాతం సబ్సిడీపై మహిళా సమైక్యకు రూ. 1.80 కోట్ల బ్యాంక్ లింకేజీ ఋణ చెక్కును సంఘ సభ్యులకు అందజేశారు. చేయూత వాహనాన్ని కలెక్టర్ మేయర్ తో కలిసి ప్రారంభించారు. ఐసిడిఎస్ వారిచే 300 రకాల పౌష్టికాహార తినుబండారాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులచే జ్యూట్ బ్యాగులు, బనియన్స్, పచ్చళ్ళు, హోమ్ ఫుడ్స్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. మేయర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లు బతుకమ్మ, కోలాటం ఆడి, మహిళలను ఉత్సాహపరిచారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించి, మెమోంటో లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, కార్పొరేటర్లు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలియచేశారని అభినందించారు . రేగళ్ల గ్రామానికి చెందిన శైలజ తన కూతురు గుండెకు రంధ్రం ఉన్నదని , అంగన్వాడీలో ఇచ్చే ఆహారంతో తన కూతురు సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా తయారైందని తెలిపినందుకు హర్షం వ్యక్తం చేశారు. తన కూతరు రెడ్ నుండి ఎల్లో , ఎల్లో నుండి గ్రీన్కు వచ్చినట్లు వివరించారని కానీ నేడు మన జిల్లాలో ఇలా గ్రీన్కు వచ్చిన చిన్నారులు వేలల్లో ఉన్నారని అభినందించారు . రక్తహీనత తగ్గించేందుకు అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి బుధవారం చేపట్టిన సామ్, మామ్ డే వల్ల అద్భుత ఫలితాలు సాధించామని చెప్పారు. సామ్ , మామ్ డేలకు తండ్రులు కూడా వస్తూ చిన్నారుల ఎదుగుదలను పరిశీలన చేస్తున్నారని ఇది ఎంతో సంతోషమని చెప్పారు. పుట్టిన తరువాత న్యూట్రిషన్ లోపంతో భాదపడే కంటే పుట్టే పిల్లలే న్యూట్రిషన్తో పుట్టాలనే లక్ష్యంతో పౌష్టికాహారం అందించేందుకు ఆరోగ్యలక్ష్మి చేపట్టినట్లు చెప్పారు . అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి తల్లికి , బిడ్డకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు . అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన చర్యలు వల్ల నేడు 3 కేజీల బరువున్న పిల్లలు జన్మిస్తున్నారని చెప్పారు . వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన చర్యలు ఫలితంగా మాతా శిశ మరణాలు తగ్గిస్తున్నామని చెప్పారు . బిడ్డ ఆరోగ్యవంతంగా పుట్టడానికి పునాదులు వేసే శాఖే మీదని కొనియాడారు . తాజా ఆకుకూరలతో బలవర్ధక ఆహారం అందించేందుకు వీలుగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రి గార్డెన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . చిన్నారుల కళా ప్రదర్శనలు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు అద్దం పట్టే విధంగా గొప్పగా ఉన్నదని అభినందించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క ప్రగతి నివేదికలు సిడిపిఓ స్వర్ణలతా లెనీనా చదవి వినిపించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, చుంచుపల్లి యంపిపి బదావత్ శాంతి, లక్ష్మీదేవిపల్లి ఎంపిపి భూక్యా సోనా, సర్పంచ్ బదావత్ సుగుణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ హబ్గా తెలంగాణా

(మొదటి పేజీ తరువాయి)

పెరిగాయని చెప్పారు. కిడ్నీ సమస్యలున్న వారి కోసం డయాలసిస్ కేంద్రాలు వరంగా మారాయని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చు చేస్తుందని నామ తెలిపారు. ఆరోగ్య మహిళా పథకానికి కూడా ఎంతో ఆదరణ ఉందన్నారు. ఈ పథకం కింద 8 రకాల పరీక్షలు అందిస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు అద్భుత పథకమని అన్నారు. అంధత్వ రహిత తెలంగాణా లక్ష్యంగా చేపట్టిన ఈ పథకం కింద ఇప్పటి వరకు 1.54 కోట్ల మందికి పైగా కంటి పరీక్షలు చేసి, 40 లక్షల మందికి పైగా కండ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా టీ డయాగ్నస్టిక్స్ మరో రికార్డ్ అన్నారు. బస్తీ దవాఖానాలు విస్తృతమైన సేవలందిస్తు న్నాయని తెలిపారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ లాంటి పథకాలు ఎంతో ఆదరణకు నోచుకున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్ సీలు , సబ్ సెంటర్లను ప్రభుత్వం మరింత బలోపేతం చేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,239 సబ్ సెంటర్లకు నూతన భవనాలు నిర్మిస్తున్నారని చెప్పారు. ఇంకో వైపు పల్లె దవాఖానాలను మరింత అభివృద్ధి చేస్తున్నారని ఎంపీ నామ చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా వైద్య రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని, జరుగుతుందని తెలిపారు. ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీల ఏర్పాటు చరిత్ర అన్నారు. కేసీఆర్ దార్శనికత్వ పాలన వల్ల మారుమూల ప్రాంత విద్యార్థులకు సైతం వైద్య విద్య అందుబాటులోకి వచ్చిందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మహిళ సంక్షేమ దినోత్సవం వేడుకల ఏర్పాట్లులో అధికారులు విఫలం

### మహిళలకు కుర్చీలు కరువు - ఏర్పాట్లు పై అసహనం





**భద్రాచలం,జూన్ 13 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో గిరిజన అభ్యుదయ భవనంలో మహిళ సంక్షేమ దినోత్సవం పేరుతో ఏర్పాటుచేసిన వేడుకల ఏర్పాట్లలో అధికారులు విఫలమయ్యారు. వేల సంఖ్యలో మహిళలు హాజరైనా వారు కూర్చునేందుకు కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేదు. భవనం ఖాళీ స్థలంలో టెంటు వేసి అరకొర ఏర్పాట్లు చేశారు. అసలే వేసవి ఎండలకు ఇంట్లోనే తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు. చిన్న స్థలంలో ఇలా వందల సంఖ్యలో ఒకే చోట చేరటం వలన ఉక్కపోత గురైనారు. కనీసం రెండు కూలర్లు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు . వంటలు చేసే వద్ద కుర్చీలు వేయటం వలన పోయి వేడి ,సూర్యుడు వేడి రెండిటి వలన మహిళలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ విషయాన్ని స్పెషల్ ఆఫీసర్ దృష్టికి విలేకరులు తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించారు. మహిళలు 9 గంటలకే కార్యక్రమానికి హాజరయ్యారు. సమావేశం పూర్తయ్యేసరికి మధ్యాహ్నం రెండు గంటలు అయింది. 5 ఐదు గంటలసేపు మహిళలు తీవ్రమైన ఎండలోనే ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమం అంటే ఎక్కువగా వచ్చేది మహిళలే ,వారికి కావాల్సిన కనీస సౌకర్యాలు కూడా అధికారులు అందించలేదు. వేల సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిసినా కూడా స్పెషల్ ఆఫీసర్, స్థానిక అధికారులు నిర్లక్ష్యం వల్లనే మహిళలు ఇబ్బంది పడ్డారు.

# గిరిజన విద్యార్థుల మీద ప్రయోగాలు వద్దు

### విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు

### గిరిజన విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు కుట్ర

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్



**దమ్మపేట, జూన్ 13( మనం న్యూస్):** గిరిజన విద్యార్థులని చదువులకు దూరం చేసేందుకు గిరిజన సంక్షేమ అధికారులు కుట్రలు పన్నుతున్నట్టుగా ఉందని అందుకే విద్యాహక్కు చట్టాన్ని సైతం తుంగలో తొక్కుతున్నట్టుగా వారి చర్యలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్ అన్నారు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో అనేక ప్రాంతంలో ఎంతోమంది మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులకు విద్యాసంస్థలని అందుబాటులో ఉంచుతూ అనేక ఆశ్రమ పాఠశాలను నెలకొల్పారని, దీనికి భిన్నంగా ప్రస్తుతం జిల్లా అధికారులు అబ్బాయిలు ఒక్కో ఆశ్రమ పాఠశాలలో అయితే 50 మంది, అమ్మాయిలు అయితే 45 మంది ఒక్కో సెక్షన్ కి చదువుకోవాలని చెప్పి కుదింపు పెట్టి అక్కడ 45 కంటే ఎక్కువ మంది ఉన్నటువంటి దగ్గర ఆ బడిలో ఒక సెక్షనే ఉంటే ఆ మిగిలినటువంటి విద్యార్థులని వేరే పాఠశాలలకు షిఫ్ట్ చేయమని చెప్పి గైడెన్స్ ఇస్తున్నారని విమర్శించారు. అలాగే కొన్ని పాఠశాలల కి 2 సెక్షన్లు ఇచ్చి సంఖ్య పెంచమని టార్గెట్ విధిస్తున్నారని ఇది సరైన చర్య కాదని, ఇటువంటి చర్యవల్ల గిరిజన విద్యార్థులు ఉన్న ప్రాంతాన్ని వదిలి వెళ్ళలేక ఆ చదువుతున్నటువంటి తరగతి గదిని , పాఠశాలను దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువు మధ్యలోనే మానేసే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే 45 కంటే ఎక్కువ ఉన్న విద్యార్థులని షిఫ్ట్ చేయమని చెప్పడానికి ఏ కొలమానం తీసుకున్నారో తెలియదని తెలిపారు. వెంటనే ఇటువంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రఘునాథపాలెం పంచాయతీలో వైద్య శిబిరం

### వైరల్ ఫీవర్ పట్ల జాగ్రత్తగా ఉండాలి : వైద్యాధికారి కారం మధు



**కరకగూడెం, జూన్ 13 (మనం న్యూస్):** కరకగూడెం మండల వ్యాప్తంగా వైద్యాధికారి కారం మధు ఆధ్వర్యంలో రఘునాథపాలెం గ్రామ పంచాయతీ మెడికల్ క్యాంపులు నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటి సర్వే వైరల్ ఫీవర్ల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో వైరల్ ఫీవర్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైద్య సిబ్బంది తక్కువగా ఉండడంతో జిల్లా వైద్యాధికారులు రెండు టీములు మండలానికి పంపించి గ్రామాలలో జ్వర పీడిత గ్రామాలను సర్వే నిర్వహించి జిల్లా టీమ్ కు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం ప్రజలకు అందుబాటులో ఉందని 52 రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు వైద్య శిబిరాలను చేసుకోవాలని ఆయన కోరారు. వైరల్ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత చుట్టుపక్కల ప్రాంత పరిస్థితిలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణ, నరసింహారావు , రమాదేవి, భద్రమ్మ,ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐలో ప్రవేశాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**బూర్గంపాడు, జూన్ 13 (మనం న్యూస్):** మండలంలోని కృష్ణసాగర్ గ్రామం ఆర్ ఐ టి ఐ లో 2023 -024 విద్యా సంవత్సరమునకు గాను ప్రభుత్వ, ప్రైవేట్ ఐ టి ఐ లలో ప్రవేశాల కోసం ఆన్లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ ఆశ్రమ ప్రాథమిక సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఐటిఐ కృష్ణసాగర్ లో ఎలక్ట్రీషియన్ - 20, ఎలక్ట్రానిక్ మేకనిక్ - 24, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్ - 24, ఫిట్టర్ - 20, మెకానిక్ మోటర్ వెహికిల్ - 20, కోప - 48 సీట్లు వున్నాయన్నారు. విద్యార్థులు పదో తరగతి పాస్ అయి 01 ఆగస్టు 2023 నాటికి 14 సంవత్సరాలు నిండి వుండాలి అన్నారు. విద్యార్థులు ఐటిఐ.తెలంగాణ.జిఓవి. ఇన్ ( ఇంగ్లీషు లో టైప్ చేయాలి) అనే వెబ్ సైట్ లో ధ్రువీకరణ పత్రాలు అప్లోడ్ చేసుకుని ఈ నెల 19వ తేది వరకు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# భద్రాచలానికి ఇన్చార్జి తహసిల్దారు ను నియమించాలి: సిపిఎం



**భద్రాచలం, జూన్ 13( మనం న్యూస్) :** భద్రాచలం తహసిల్దార్ నెల రోజులపాటు ములుగు, పరకాల, హనుమకొండ నియోజకవర్గాల ఎలక్షన్ డ్యూటీ కి వెళ్లడంతో ఆయన అందుబాటులో లేకపోవడంతో సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకోసం తక్షణమే భద్రాచలం కు ఇన్చార్జి తహసిల్దార్ ను నియమించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ విద్యాసంస్థలు తెరవడంతో విద్యార్థులు, బీసీ వృత్తిదారులకు లక్ష రూపాయల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారులు పెద్ద ఎత్తున కుల, ఆదాయ సర్టిఫికెట్లకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత తహసిల్దారు ఎలక్షన్ డ్యూటీ చేస్తూనే సర్టిఫికెట్ల పని చూడటం పని భారం కావడంతో సర్టిఫికెట్స్ పూర్తి కావటం లేదని, సకాలంలో అందకపోవడం ఆలస్యం కావడంతో విద్యార్థులు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుకోసం తక్షణమే భద్రాచలంకు ఇంచార్జ్ తహసీల్దారును నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

# చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి మృతి



**పినపాక, జూన్ 13(మనం న్యూస్):** పినపాక మండలంలో ఈ. బయ్యారం క్రాస్ రోడ్ కు చెందిన కిరాణా షాప్ యజమాని మామిళ్ళ శంకర్ (58) మంగళవారం తెల్లవారుజామున ఇలాపురం బ్రిడ్జి వద్ద ఒక చెట్టుకు ఉరిపెట్టుకొని మృతి చెందాడు. ఈ సంఘటన చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబ తగాదాల వల్ల మృతి చెందవచ్చు అని స్థానికులు అంటున్నారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. మృతిపై పోలీసులు విచారణ చేపట్టారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఏ




**భద్రాచలం, జూన్ 13( మనం న్యూస్):** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 3,68,000 విలువైన 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, బైరెడ్డి సీతారామారావు, సుబ్బారావు, సరెళ్ళ వెంకట్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

### సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ ఐ రతీష్



**ఆళ్లపల్లి, జూన్ 13 (మనం న్యూస్):** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ పాల గుంపు, దేవయ్య గుంపు, సింగారంలో నివసించే గుత్తి కోయాల గుంపులను టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, స్థానిక ఎస్సై రతీష్ లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాలలోని పరిస్థితులను క్షుణంగా అడిగి తెలుసుకుని యువతకు వాలీబాల్ కిటును అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు టీ ఎస్ ఎస్ పి సిబ్బంది, సర్పంచి వజ్జ నరసింహారావు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# సేవలు విస్తృతం చేయాలి : జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత




**భద్రాచలం,జూన్13 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల అభ్యుదయ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రాచలం స్పెషల్ అఫీసర్ నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సరిత, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో నవ్యశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అంగన్వాడీల్లో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందుతున్న సేవల పై బొమ్మల రూపంలో తయారుచేసి, కార్యక్రమానికి వచ్చిన అందరికీ అంగనవాడీ సేవల పై అవగాహన కలిగే విధంగా ఏర్పాటు చేశారు. ముందుగా చిన్నారులు ఆటపాటలతో నృత్యప్రద్శరన చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత అంగన్వాడి వర్కర్లను టీచరుగా మార్చబడిందని, బాలల ఎదుగుదల అంగన్వాడీ కేంద్రాల నుండే ప్రారంభమవుతుందని, మిగితా జిల్లాలతో పోలిస్తే భద్రాద్రి జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని ఆమె అన్నారు. ఈ రక్తహీనతను తగ్గించే క్రమంలో అన్ని విధాలుగా ఎంతో మేలు చేసే చిరుదాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఇలాంటి పూర్వం మన తాత ముత్తాలు తినేవారని దాని కారణంగా అందరు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారని ఆమె చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, కరోనా సమయంలో 2 సంవత్సరాలు సైలెంట్ వారియర్స్గా పనిచేసి లబ్దిదారుల ఇంటికే సరుకులు అందిచామని ఆమె తెలిపారు. బాల్యం బాగుపడాలంటే అది అంగన్వాడి నుండే సాధ్యమవుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమ సమాజం ఏర్పడుతుందని చెప్పారు. ఏజన్సీ ప్రాంతం అయిన భద్రాచలం ఎక్కువగా ఏజన్సీ ప్రాంతమని, సుదూరంగా ఉన్న గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు అంగన్వాడి అద్భుతమైన సేవలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. నిస్వార్ధంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ ద్వారానే సేవలు అందుతున్నాయని ఆమె తెలిపారు. లబ్దిపొందిన లబ్దిదారులకు ఎప్పటికప్పుడు వినూత్న పద్ధతి లో వారికి అందాల్సినవి సకాలంలో అందే విధంగా అందరూ కృషి చేస్తున్నారని, అంగన్వాడీలో సేవలందిస్తున్న అందరూ మరింత కష్టపడి రక్తహీనత లేని జిల్లాగా తీర్చిదిద్దే విధంగా పాటుపడాలని, ప్రతి లబ్ధిదారురాలికి అంగన్వాడీ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాల పై పూర్తి స్థాయి లో అవగాహన కల్పించాలని, ప్రతి గర్భిణి, బాలింత, చిన్నారుల ఆరోగ్యం పై శ్రద్ధతో విధులు నిర్వహించాలని ఆమె కోరారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కష్ట పడిన ప్రతి అధికారికి, సిబ్బంది, పాల్గొన్న లబ్ధిదారులకు పేరు పేరున ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసీడీఎస్ సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి

## జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు




**మధిర ,జూన్ 13 (మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక రెడ్డి గార్డెన్ నందు మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాకముందు అంగన్వాడి కార్యకర్త అని పిలిచేవారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్వాడీ టీచర్ అని పిలుస్తున్నారని అన్నారు. కెసిఆర్ సీఎం కాకముందు 400 రూపాయలు అంగన్వాడీ కార్యకర్త జీతం, 200 రూపాయలు ఆయాకి జీతంగా ఉండేది. ఇప్పుడు అంగన్వాడి టీచర్లకు పదివేలు, ఆయాకు 7500 రూపాయలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అని అన్నారు. గ్రామదీపిక వేతనం తెలంగాణ ప్రభుత్వం రాకమందు 500 రూపాయలు, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఇచ్చేది 3500 రూపాయలు అని తెలిపారు. మన సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ధర్నాలు, ఆందోళనలతో పని లేకుండా మన అంగన్వాడి టీచర్లకు వేతనాలు మూడు రెట్లు పెంచడం సీఎం కేసీఆర్ కు మహిళల పట్ల ఉన్న గౌరవానికి తెలియజేస్తుంది అని జడ్పీ చైర్మన్ అన్నారు. మహిళలు గర్భిణీ దాల్చిన దగ్గర నుండి డెలివరీ అయ్యేవరకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని, గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే తెలంగాణ ప్రభుత్వ హయాంలో ధైర్యంగా వెళుతున్నారని అన్నారు. అన్ని రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు బాసటగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే మహిళా సాధికారిక సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ నాథ్, కమిషనర్ అంబటి రమాదేవి, తహశీల్దార్ జి కృష్ణ, ఎంపీడీవో ఎస్ కే సాలార్ సాహెబ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, ఎంపీపీ మెండెం లలిత, సిడిపిఓ శారద శాంతి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం వెంకటరెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, పలు మండలాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఐకెపి ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తిమ్మిడి



**తిరుమలాయపాలెం, జూన్ 13 (మనంన్యూస్) :** వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందచేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఖమ్మం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు అన్నారు. రైతాంగానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను 75% సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని కోరారు. పంట రుణాలను 100% బ్యాంకుల ద్వారా ఇవ్వాలని, లక్ష రూపాయల రుణమాఫీని వడ్డీతో సహా వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఈ సంవత్సరం ప్రకటించిన తక్షణ ఎంట నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పరికరాలను 75% సబ్సిడీపై రైతులకు అందించాలి.ప్రభుత్వ సంస్థలు కొనుగోలు చేసిన పంటల డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తిరుమలాయపాలెం మండల నాయకులు బోర ఎలమంచి. అంగిరేకుల వెంకన్న. గొర్రెపాటి రామచంద్రు. తిమ్మిడి వెంకన్న. గొర్రెపాటి ఉప్పలి. సీత తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలోని మహిళలకు ఘన సన్మానం



**ఎర్రుపాలెం, జూన్ 13 ( మనం న్యూస్):** శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు స్వామివారికి ప్రత్యేక పూజలు, ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం తో పాటు మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 3-00 గంటలకు దేవాలయంలో పనిచేస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్ రావు , ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వేద పండితులు, ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ఉప్పల సుదర్శనశాస్త్రి, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కే.విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్ , అర్చకులు,సిబ్బంది, భక్తులు, జమలాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# దాసాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు



**వైరా టౌన్, జూన్ 13(మనం న్యూస్) :** వైరా ప్రాజెక్టు ఆలుగుల వద్ద వున్న దాసాంజనేయ స్వామి ఆలయంలో వైరా మునిసిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులు, పరుచూరి కోదండ రామయ్య వీర కూమారి దంపతులు మంగళ వారం ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో పూజలు చేసిన అనంతరం ఆలయ పూజారి ఆదిత్య శర్మ తీర్థం ప్రసాదాలు భక్తులు కు అందించి ఆశీర్వదించారు. పూజా కార్యక్రమాలు కు దాసాంజనేయ స్వామిదేవాలయ అభివృద్ధికి అనుమోలు రామచంద్రం అయుదు వేల రూపాయలు విరాళంగా కమిటీ కి అందించారు. అనంతరం మిషను భగీరథ ప్రాజెక్టు దగ్గర నాలుగోవ తారీఖున జరిగిన స్విమ్మింగ్ పోటీలలో నూతి అనంత రాములు స్మారక ఫస్ట్ లెవెల్ స్విమ్మింగ్ లెర్నర్స్ అచీవ్మెంట్ ఆవార్డును కౌన్సిలర్ మాదినేని సునీత అందించారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ ఆరోగ్యపరంగా స్విమ్మింగ్ అన్ని రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులు స్విమ్మింగ్ నేర్చుకుని ఫస్ట్ లెవెల్ అవార్డులు తీసుకోవడం ఆనందాయకమని అన్నారు. చిన్నారులకు స్విమ్మింగ్ నేర్పించడం పట్ల సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా స్విమర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతనిపు వెంకటేశ్వరరావు, దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, స్విమ్మర్ అసోసియేషన్ సభ్యులు ఊరుకొండ వెంకటేశ్వరరావు, ఊరుకొండ శ్రీనివాసరావు, బండారుపల్లి రవీంద్రబాబు, పాలెపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఇళ్లస్థలాల పంపిణీకి సిద్ధం

## అడ్డం తిరిగిన కాలనీ వాసులు



**ముదిగొండ, జూన్ 13(మనం న్యూస్) :** నిరుపేదలకు సొంతింటి కల నెరవేరేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటి స్థలాలు పంపిణీ ఏర్పాటు చేసింది. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో రెండు ఎకరాల భూమిని దానికి మండల అధికారులు 74 లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిద్ధం చేశారు. గృహలక్ష్మిపథకం ద్వారా ఇల్లు నిర్మించాలని సంకల్పంతో ప్లాట్లను సిద్ధం చేశారు. పురాతన కాలం నుండి వారసత్వంగా తమకు చెందుతుందని వీటిని ఇంటి స్థలాలకు ఇచ్చేది లేదని కాలనీవాసులు అడ్డం తిరిగారు. దీంతో అధికారులకు, కాలనీ వాసులకు వివాదం చోటుచేసుకుంది. పురాతన వారసత్వ భూములకు సిపిఎం అండగా ఉంటామని హామీ ఇచ్చింది. దీంతో స్థలాల పంపిణీ ఆగిపోయింది. తహశీల్దార్ శిరీష ప్రభుత్వ భూమి అని, దానిని పంపిణీ చేయడానికి సిద్ధం చేశామని, వారం రోజుల్లో లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు .

# ఊకె వీరయ్యకు చందా లింగయ్య దొర నివాళి



**కరకగూడెం, జూన్ 13 (మనం న్యూస్):** కరకగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఊకె రామనాథం తండ్రి ఊకె వీరయ్య మరణించగా వారి పార్థివ దేహం వద్ద కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొర నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చిరుమల్ల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్ ప్రారంభం..

### అందుబాటులో 3వ తరగతి,నుండి పది వరకు సీట్లు : హెచ్ఎం జగన్



**కరకగూడెం, జూన్ 13 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చిరు మల్ల గిరిజన ఆశ్రమ పాఠశాల నందు అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గిరిజన ఆశ్రమ పాఠశాల నందు 2023-2024 విద్యా సంవత్సరానికి గాను మూడో తరగతి నుండి పదవ తరగతి వరకూ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి తెలుగు మీడియం.11సీట్లు, 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం-15సీట్లు, 7వ తరగతి ఇంగ్లీష్ మీడియం-1 5సీట్లు, 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం -3 1సీట్లు, 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం -3 6సీట్లు, 4వ తరగతి ఇంగ్లీష్ మీడియం 43సీట్లు, 3వ తరగతి ఇంగ్లీష్ మీడియం 50సీట్లు. అందుబాటులో ఉన్నాయని కావలసినవారు 9182527162, 2.9652444684 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైనారిటీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

### - మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (మనంప్రతినిధి):** తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాలయాల సంస్థ వారి అధ్వర్యంలో హైదరాబాద్ లో నడుస్తున్న ' సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ' కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యతో పాటు యూపీఎస్సి రైల్వే, బ్యాంకింగ్, టీఎస్ పీ ఎస్సి లలో ఉద్యోగాలతో పాటు జేఈఈ ,ఐఐటీ, నీట్,క్లాట్, లా సెట్, సీఏల యందు ఫౌండేషన్ కోర్సులను కూడా కార్పొరేట్ స్థాయికి ధీటుగా ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కళాశాలలో అడ్మిషన్ పొందేందుకు విద్యార్థులు తెలంగాణ నివాసితులై గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు కంటే తక్కువ సంవత్సర ఆదాయం కలిగి, ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రైస్తవులు , పార్సీలు , జైనులు, సిక్కులు, మరియు బౌద్ధులు, తమ ఆధార్ కార్డ్ ను , పదవ తరగతి మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో తమ సమీపమున గల మైనారిటీ గురుకుల పాఠశాలలో లేదా కళాశాలలో ఈ నెల 18 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్కు సంప్రదించాలని సూచించారు.

## షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం



**పినపాక, జూన్ 13(మనం న్యూస్ ):** షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైన ఘటన పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించిన ఫైర్ ఇంజన్ చేరుకునే లోగానే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ ఇంజన్ వచ్చేసరికి జరగాల్సిన నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో బచ్చలకూరి రమణ, నాగేశ్వరరావు దంపతులకు చెందిన ఇంటి లో విలువైన వస్తువులు మొత్తం కాలి బూడిద అయ్యాయి. బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నారు.

## గోదావరిలో మునిగి బాలుడు గల్లంతు



**పినపాక, జూన్ 13 (మనం న్యూస్) :** పినపాక ఎ ల్ ం ద ల ం భూపతిరావుపేటకి చెందిన ఈశ్వర్ అనే బాలుడు గోదావరిలో మునిగి గల్లంతయ్యాడు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో శుభ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో కలిసి బాలుడు హాజరయ్యాడు. మంగళవారం సాయంత్రం సరదాగా స్నేహితులతో కలిసి స్నానానికి వెళ్లి బాలుడు గల్లంతయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయం బాలుడిని వెతుకుతున్నారు.

## పేదలకు నామ చేయూత – అభివృద్ధికి చిరు'నామా'

### 41 మందికి చెక్కులు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఖమ్మం, జూన్ 13 (మనం బ్యూరో):** అభివృద్ధికి చిరునామా ఎంపీ నామ నాగేశ్వరరావు అని పలువురు ముఖ్య వక్తలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో డోర్నకల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం , ఇల్లందు, ఖమ్మం, మధిర , పాలేరు , సత్తుపల్లి ,వైరా నియోజక వర్గాలకు చెందిన 41 మందికి మంజూరైన రూ.16,02,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఖమ్మంలోని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని, బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నారని అన్నారు. నామ ప్రత్యేక కృషి వల్ల ప్రతి నెలా భారీ ఎత్తున సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయిస్తూ పేదలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ఎవరు అనారోగ్యంతో ఆపదలో ఉన్నా నేనున్నానంటూ ముందుకు వచ్చి, పేదలను ఆదుకుంటూ బాసటగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు. అంతేకాకుండా కోట్ల విలువైన ఎల్వోసీలను అందించిన చరిత్ర ఎంపీ నామాది అన్నారు. పార్టీలక తీతంగా ఆదు కుంటున్న సీఎం కేసీఆర్ కు, ఎంపీ నామకు రానున్న ఎన్నికల్లో అండగా ఉండి, మళ్లీ గెలిపించుకొని, మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. కేవలం తొమ్మిదేళ్లలోనే అభివృద్ధిలో తెలంగాణాను దేశంలోనే నెంబర్ వన్ గా చేసిన కేసీఆర్ ను మళ్లీ సీఎం గా చేసుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరి పైనా ఉందని వక్తలు తెలిపారు. ప్రతి ఇంటికి ఏదో రూపంలో లబ్ధి చేకూర్చిన కేసీఆర్ మళ్లీ వస్తేనే సాధించిన తెలంగాణాకు సార్థకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు , పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ , దిశ కమిటీ సభ్యురాలు చింతల చెర్వు లక్ష్మీ ,సొసైటీ డైరెక్టర్ చావా వేణు, కూసుమంచి శివాలయం మాజీ ఛైర్మన్ వీరవెల్లి వెంకటేశ్వర్లు, కూసుమంచి మహిళా నాయ కురాలు తిప్పని అలివేలమ్మ, కొక్కిరేణి ఎంపీటీసీ అంబేద్కర్ , నాయకులు తన్నీరు రవి కుమార్, వాకదాని కోటేశ్వర రావు, గొద్దేటి మాధవరావు, పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జి తాళ్లూరి హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఐటిఐ అప్రెంటిషిప్ ట్రైనింగ్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

### - జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సికె బసవయ్య



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (మనంప్రతినిధి) :** ఐటిఐ వివిధ ట్రేడ్ లలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుండి సింగరేణి సంస్థలో ఒక సంవత్సర కాల పరిమితితో అప్రెంటిషిప్ ట్రైనింగ్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య ఒక ప్రకటనలో తెలియజేసారు. సింగరేణి ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పిఎఎఫ్, పిడిఎఫ్చ ఇతరులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. జనరల్ కేటగిరి అభ్యర్థులు (31.05.1995 తరువాత జన్మించి ఉండాలి) కనీసం 18సంవత్సరాలు నిండి ఉండాలి, 28 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు, రిజర్వేషన్ అభ్యర్థులు (ఎస్సి,ఎస్టి,బిసి, ఈడబ్ల్యూఎస్ - 31.05.1990 తరువాత జన్మించి ఉండాలి) 33 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ఈ నెల 14వ తేదీ నుండి 28వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలతో కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, ఆర్జి-ఐ, ఆర్జి-ఐఐ, అడ్రియాల (ఏపిఏ), భూపాలపల్లి ఎంవిటిసి లలో ఈ నెల 30 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని తెలియజేశారు. అభ్యర్థులు వారికి దగ్గరలో ఉన్న ఎంవిటిసి లలో దరఖాస్తులను సమర్పించాలని తెలియజేశారు. అభ్యర్థులు 95:05 నిష్పత్తి లో (లోకల్ : నాన్ లోకల్) ప్రాధాన్యత క్రమంలో ఎస్సి, ఎస్టి, బిసి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రకారము అంతర్గత ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పిఎఎఫ్ / పిడిఎఫ్ లకు ప్రాధాన్యతనిస్తూ ఐటిఐ ఉత్తీర్ణులైన సంవత్సరం, పొందిన మార్కుల ఆధారంగా యాజమాన్య నియమ నిబంధనల ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేసారు. అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. మిగిలిన వివరాలకు సింగరేణి వెబ్సైట్ లేదా పైన పేర్కొన్న ఎంవిటిసిలలో సంప్రదించాలని కోరారు.

## గోదావరి ముంపు నుండి రక్షణకు చర్యలు తీసుకోవాలి

### పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలంకు ప్రమాదం

### సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**భద్రాచలం, జూన్ 13( మనం న్యూస్) :** గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు సత్వర చర్యలు తీసుకోవాలనీ, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలంకు ప్రమాదముందని, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ భవన్ లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల బాధ్యులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలం పట్టణానికి ప్రమాదం ఉందని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు సెంట్రల్ వాటర్ కమిటీ(సిడబ్ల్యూసి) కూడా పేర్కొందని అన్నారు. అందుకోసం పోలవరం ప్రాజె క్ట కే ం ద్ర ప్రభుత్వం ప రి ది లో ఉన్నందున కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి చొరవ చూపించాలని సమావేశం డిమాండ్ చేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భద్రాచలం వస్తున్నందున భద్రాచలం సమస్యల పట్ల సానుకూలమైన ప్రకటన చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్కె అజీమ్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ సునీల్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి, టీఎస్జీవో నాయకులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, ప్రజా సంఘాలు నాయకులు, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## జూలూరుపాడు పాఠశాలను తనిఖీ చేసిన శ్రీనివాసచారి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ టెక్స్ట్ బుక్ అండ్ లైబ్రరీ సున్నం శ్రీనివాసచారి ఆకస్మిక తనిఖీలో భాగంగా జూలూరుపాడు మండలంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా పాఠశాలలో పలు అంశాలను పరిశీలించారు. ఎఫ్ఎల్ ఎన్ మానిటరింగ్ చేసారు . పాఠశాలలో తయారుచేసినటువంటి బోధనోపకరణాలను పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్ అందచేసారు. పాఠశాలలో 4వ తరగతి చదివే విద్యార్థులకు గురుకులం సీట్లు సాధించిన విద్యార్థులకు వారితోస్బుర్ సర్టిఫికెట్లు అందచేసారు. మధ్యాహ్నం భోజనం లోనే కొత్త విషయాలు తెలియచేసారు. తొలిమెట్టులో భాగంగా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో గత సంవత్సరంలోని విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. ఉన్నత పాఠశాలలలో లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ఈ సంవత్సరం నుండి అమలవుతుందని తెలిపారు. గత సంవత్సరంలో విద్యార్థుల గురుకులాలకు సీటు సాధించే విషయంలో ఉపాధ్యాయులను అభినందించారు.- ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట్ , ప్రధానోపాధ్యాయురాలు వాకపల్లి గీత , ఉపాధ్యాయులు భాస్కర్, సీతారాములు, స్వర్ణ విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి మృతికి రామనాథం సంతాపం

**మధిర, జూన్ 13(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మూడుసార్లు తెలుగుదేశం శాసనసభ్యునిగా గెలిచిన మక్తల్ మాజీ శాసనసభ్యుడు కొత్తకోట దయాకర్ రెడ్డి మృతికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గ తెలుగుదేశం



పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సంతాప సమావేశంలో డా.రామనాథం మాట్లాడుతూ, 1994, 1999 సం.లో అమరచింత నియోజకవర్గం నుండి, 2009 లో మక్తల్ నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా గెలుపొందారని, అంతేగాక తెలుగుదేశం పార్టీకి ప్రధాన కార్యదర్శిగాకూడా తన సేవలందించారని కొనియాడారు. స్వర్గీయ దయాకర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, మాజీ శాసన సభ్యురాలైన దయాకర్ రెడ్డి సతీమణి సీతా దయాకర్ రెడ్డి కి, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ పార్టీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, నాయకులు, వేమూరి సునీల్, మేడా వెంకటేశ్వరరావు, వీరమాచినేని అశోక్, సాయి, రాయప్ప తదితరులు పాల్గొని దివంగత కొత్తకోట దయాకర్ రెడ్డికి నివాళులర్పించారు.

## పాఠశాలకు ఎన్నారై నంబూరి శ్రీనివాసరావు 20 వేలు వితరణ

**మధిర, జూన్ 13 (మనం న్యూస్):** మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు సిరిపురం గ్రామవాసి ఎన్నారై నంబూరి శ్రీనివాసరావు 20 వేల రూపాయలతో పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు



అవసరమైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేసర్స్, పలకలు కొని, విద్యార్థులకు ఎంఈఓ వై ప్రభాకర్ చేతుల మీదగా పంపిణీ చేశారు. నంబూరి శ్రీనివాసరావుకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యదేవర శివరామకృష్ణ, జిబిఎంఎస్ రాణి ధన్యవాదాలు తెలియజేసారు. నంబూరి శ్రీనివాసరావు తండ్రి నంబూరి నాగేశ్వరరావు జన్మభూమిలో పాఠశాల గది నిర్మించడం వలనే ఇక్కడ పాఠశాల ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి అవసరమైన ప్లేట్స్, ఆహ్లాదకరమైన తరగతి గదుల కోసం పెయింటింగ్ కు, విద్యార్థులకు బెంచెస్ కొరకు ఆర్థిక సహాయం అందించడం పట్ల ఎస్ఎంసి చైర్మన్ మమత గ్రామ సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, ఎంపీటీసీ నంద్రు కుమారి, సిఆర్పి బాబూరావు, గ్రామస్తులు పాఠశాలకు ఇతోధికంగా సహాయం అందిస్తున్న నంబూరి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఘనంగా మహిళ సంక్షేమ దినోత్సవం వేడుకలు..

**ఖమ్మం రూరల్, జూన్ 13(మనం న్యూస్) :** దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట లో నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తో కలిసి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. అంగన్వాడి, ఆశ వర్కర్ లను, ప్రతిభావంతులైన మహిళా ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి



దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ప్రవేశపెట్టని విధంగా విప్లవాత్మక పథకాలను, కార్యక్రమాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సంక్షేమ పాలన చూస్తూ సంతోషం పడుతున్నప్పటికీ, దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై గతంలో ఏప్పుడు లేని విధంగా జరుగుతున్న దుర్మార్గపు దాడులు జరుగుతుండడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తపరిచారు.మహిళల ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తున్న ఘనత కేసిఆర్దేనని, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన రాయితీ రుణాలు, పథకాలు కళ్యాణ లక్ష్మి - షాది ముబారక్, కేసీఆర్ కిట్, ఆసరఫింక్షన్స్, మాతా శిశు కేంద్రాలు, న్యూట్రిషన్ కిట్, షీటిమ్ మహిళ రక్షణ లాంటి అద్భుత స్కీమ్స్ ప్రవేశ పెట్టి రాష్ట్రంలో మహిళ సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిచామని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా జడ్పిటిసి వరప్రసాద్ సూడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి ఖమ్మ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు కూసుమంచి జడ్పిటిసి ఇంటూరి బేబీ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాలుగు మండలాల ఎంపీపీలు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### - వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ - ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం

**ఏన్కూరు, జూన్ 13(మనం న్యూస్):** రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నట్లు వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐకేపీ- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాములు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రధాన కూడలి నుండి ఎమ్మెల్యే గిరిజన నృత్యాలు, ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహలత, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా, సిడిపిఓ దయామని, మహిళ ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేశారని, మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి శిశువు నుంచి వృద్ధాప్యం వరకు వారి కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. మహిళలకు చేయూతనిచ్చేందుకు ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, ఆరోగ్య మహిళ, షీ టీమ్స్ వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. మహిళలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి



అహర్నిశలు శ్రమిస్తున్న కేసీఆర్ కు అండగా నిలవాలని కోరారు. మహిళ ప్రజాప్రతినిధులు, మహిళ అధికారులను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీలు ఆరెం వరలక్ష్మి, మాలోతు శకుంతల, పావని, జడ్పిటిసిలు బాదావత్ బుజ్జి, నంబూరి కనకదుర్గ, సర్పంచులు చిర్రా రుక్మిణి, భూక్య క్రాంతి, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు వెంకటమ్మ, రేఖాభాయి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఐకెపి ఏపిఎం హరినారాయణ, తహసిల్దార్ ముజాహిద్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ధర్మారావు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలి

### పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, జూన్ 14 (మనం న్యూస్) :** గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని రాజారం గ్రామంలో గంగాభవాని జాతర మహోత్సవానికి హాజరై గంగ భవాని తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ గ్రామ సర్పంచ్ బాణాల మధుసూదన్ రెడ్డి యాదవ కుల పెద్దలు వేల్పుల మల్లయ్య వీరబోయిన రమేష్ గుండాల సైదులు నాగరాజు గణేష్ పేర్ల నాగయ్య తో పాటు గ్రామ ప్రజలు



పాల్గొన్నారు

## బాలికపై అత్యాచార యత్నం

**మధిర,జూన్13(మనం న్యూస్):**మండల పరిధిలోని సైదుల్లాపురం గ్రామంలో కెసిఆర్ కాలనీకి చెందిన మైనర్ బాలికపై సోమవారం రాత్రి హత్యాచార యత్నం జరిగినట్లు బాలిక తల్లిదండ్రులు తెలియజేశారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో డాబా పైన ఉన్న మైనర్ బాలికను నోరు మూసి అత్యాచారం చేయబోయిన ఇద్దరు వ్యక్తులు మైనర్ బాలిక కేకలు వేయడంతో నిందితులు పరారయ్యారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మాటూరుపేట వ్యక్తిపై, సైదుల్లాపురం గ్రామానికి చెందిన మరో వ్యక్తి పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన అనంతరం నిందితులను పోలీసులు అదుపులో తీసుకున్నారు.

## రైలు నుండి జారి పడి వ్యక్తి మృతి

**ఖమ్మం క్రైమ్, జూన్ 13(మనం న్యూస్) :** మల్లేమడుగు – ఖమ్మం రైల్వే స్టేషన్ ల మధ్య కిలోమీటర్ 481/4–6 దగ్గర బీహార్ రాష్ట్రానికి చెందిన మంజీత్ కుమార్(18) తండ్రి సుదీస్వర్ రే అనే వ్యక్తి సంఘమిత్ర రైలు బండి నుండి ప్రమాదవశాత్తు జారీ పడి మరణించినాడు. ఆయన మృతదేహాన్ని 'అన్నం ఫౌండేషన్' – అన్నం శ్రీనివాసరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్పి ఎస్ఐ భాస్కర్ రావు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

### – కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక, జూన్ 13(మనం న్యూస్) :** దశాబ్ది వారోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం బిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం ఆయన ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో దండుకుంటున్నారని మండిపడ్డారు. మిషన్ కాకతీయ పథకం పేరు చెప్పి ఎంత అవినీతి చేశారో ప్రజలకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమప్పుడు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే రేగా ఎక్కడ ఉన్నాడో గుర్తు తెచ్చుకోవాలి అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంత పోరాడారు ప్రజలకు తెలుసు అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.

## గాలిదుమారం ధాటికి ఇల్లు ధ్వంసం

**ములకలపల్లి,జూన్ 13(మనం న్యూస్):** గత రాత్రి గాలి దుమారం సృష్టించిన భీభత్సానికి రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైన ఘటన మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయతీ రాజీవనగర్ గ్రామంలో చోటుచేసుకుంది.గత రాత్రి అకస్మాత్తుగా సంభవించిన గాలి దుమారం,వర్షం ధాటికి రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన తుర్రం వీరస్వామి రేకుల ఇల్లు ధ్వంసమైనది.ఇంటిపైనున్న సిమెంట్ రేకులు ,పైపులు పూర్తి ధ్వంసం కాగా దాదాపు 40 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది.కూలీ పనులు చేసుకొని జీవనం సాగించే కుటుంబం కావడం వలన ప్రభుత్వం తనని ఆదుకోవాలని భాధితుడు కోరుకుంటున్నాడు.

## వాడి వేడిగా సర్వసభ సమావేశం

### 21 శాఖలకు గాను 12 శాఖ లు హాజరు

### ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి



**ఆళ్లపల్లి, జూన్ 13 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం రామారావు ఆధ్వర్యంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అధ్యక్షతన మంగళవారం సర్వసభ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి మండల వ్యాప్తంగా 21 శాఖలకు గాను 12 శాఖల అధికారులు హాజరవడం పట్ల ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆగ్రహం వ్యక్తం చేశారు, జనరల్ బాడీ సమావేశానికి నిర్లక్ష్యం చేసినందుకు ఆర్ అండ్ బి ఏ ఈ పై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్కు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు, అనంతరం రాయిగూడెం గ్రామానికి వెళ్లే వాగు పై ఫారెస్టు చెక్ డాం నిర్మించాలని, అడవిరామవరం రోడ్డు నిర్మాణం కొరకు రేగళ్ల రేంజి అటవీశాఖ అనుమతుల కొరకు,రాఘవపురం గ్రామంలో నలుగురు రైతుల అగ్రికల్చర్ భూములకు కరెంట్ లైన్ అటవీశాఖ అనుమతుల కొరకు తీర్మానించడం జరిగింది, ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలోని వివిధ సమస్యలపై అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సమావేశానికి నిర్లక్ష్యం వహించిన పలు శాఖలపై ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ సాదియా సుల్తాన్, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళ సంక్షేమ దినోత్సవం

### పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, జూన్ 13 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ద ఉత్సవంలో భాగంగా తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, తొలుత వారికి పూల వర్షంతో మహిళలు ఘన స్వాగతం పలికారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి ఆసరా పెన్షన్ ఇచ్చేవరకు ప్రతి స్థాయిలో చేయూతనిస్తూ వారి సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారు.మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు, మహిళలు యువతుల భద్రత కోసం ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారు.మహిళా శిశు సంక్షేమానికి స్వరాష్ట్రంలో పెద్దపీట వేసింది ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్లను మాటల్లో కాకుండా చేతల్లో చూపించి స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు సమ ప్రాధాన్యత కల్పించి చరిత్ర సృష్టించింది అన్నారు.ఆడబిడ్డ పెండ్లికి సహాయం పుట్టిన బిడ్డ నుండి ఇంటికి చేర్చే వరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు.పేదింటి ఆడపడుచులకు పెళ్లిళ్లకు లక్ష 116 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు, మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది అన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు మహిళా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్ అమ్మఒడి న్యూట్రిషన్ కిట్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.దేశంలో ఎక్కడైనా విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు.

# అమిత్ షా సభను జయప్రదం చేయండి

### మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి రామ్మోహన్ రావు



**మణుగూరు, జూన్ 13 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మణుగూరు పట్టణంలోని స్థానిక స్నేహ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు గరికపాటి రామ్మోహన్ రావు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ. ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సమావేశానికి నియోజక వర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి అధ్యక్షత వహించారు. గరికపాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారీ బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా వారి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా దిశ నిర్దేశం చేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గడీల ప్రభుత్వం నడుస్తుందని రాబోవు కాలంలో కెసిఆర్ కుటుంబాన్ని గడియల నుండి తరిమి వేయడం జరుగుతుందని కెసిఆర్ చెప్పే కల్లబొల్లి మాటలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ గారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయ జెండా రెపరెపలాడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎక్కడ ఉంది అని అన్నవాళ్లే ఈరోజున ముక్కున వేలేసుకునే పరిస్థితి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల దృష్ట్యా యువత మొత్తం కూడా భారతీయ జనతా పార్టీని బలపరుస్తారని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల బలోపేతం కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అదేవిధంగా ప్రపంచ స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారని తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారిని తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రాబోవు కాలంలో కేసీఆర్ ని ఇంటికి సాగనంపడం జరుగుతుందని తెలియజేశారు అమీషా గారి భారీ బహిరంగ సభను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బిజెపి మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన్న సీతారామరాజు. పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేంద్ర వరప్రసాద్. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు



చిర్ర సరస్వతి. కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి. గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీంద్రనాథ్. జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్. పినపాక నియోజకవర్గం కృష్ణవేణి నాయక్. నియోజకవర్గ పాలక్ లాలు నాయక్. మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎర్రోజ నాగమణి. పట్టణ ప్రధాన కార్యదర్శి బిర రమేష్. బంజారా సర్పంచ్ దివ్యశ్రీ. మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ పార్టీ నాయకుడు తార ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### షీ టీమ్ లతో మహిళా రక్షణ.... ఆసరాతో అండ

### పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






**తొర్రూర్ ,జూన్ 13 (మనం న్యూస్)** : మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆడబిడ్డలను అన్నింట్లో అగ్రగామిగా నిలపాలనే తపనతో సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మహిళా సంక్షేమానికి ఏ రాష్ట్రం చేయనన్ని అభివృద్ధి సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు. తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా జరుపుకుంటున్న మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళాలోకానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తొర్రూర్ డివిజన్ కేంద్ర చివర్లోని రామా ఉపేంద్ర గార్డెన్లో అట్టహాసంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. బతుకమ్మ బోనాలు, కోలాటాలు, డప్పు చపుల్ల మధ్య మంత్రి దయాకర్ రావుకు ఆడపడుచులు ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఎస్ హెచ్ జి ప్రార్థనగీతంతో సాంప్రదాయ కూచిపూడి నృత్యం, తెలంగాణ సాంస్కృతిక సారథి సంక్షేమ అభివృద్ధి గీతాలు, జానపద నృత్యాలతో కన్నుల పండుగగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబై దయాకర్ రావు మాట్లాడుతూ దేశంలోనే 29వ రాష్ట్రంగా నూతనంగా ఉద్యమ పోరాటాలతో ఏర్పడిన తెలంగాణ ఆదర్శవంతమైన స్వరాష్ట్రంలో సుపరిపాలనను ప్రజలకు అందిస్తూ మాటల్లో చెప్పలేని ఆదర్శవంతమైన వినుత్న అభివృద్ధి పథకాలతో ప్రపంచానికే రోల్ మోడల్ గా తెలంగాణ నిలిచిందన్నారు. ˇకళ్యాణ లక్ష్మితో ఇంటి పెద్దలా, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ తో ఇంటి డాక్టర్ లా, కేసీఆర్ కిట్ తో మేనమామలా, అమ్మఒడి తో సంరక్షకుడిలా, ఆరోగ్య లక్ష్మి తో ఆరోగ్య దాతగా, షీ టీంలతో రక్షకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ తో భరోసానిస్తూ ఒంటరి మహిళలకు చేదోడుగా ఉంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యం చేసిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని అన్నారు. బిందెలతో నీటికోసం కిలోమీటర్ల దూరం నడవకుండా, ఇంటికే సురక్షిత నీరు అందించాలన్న ఉద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంగన్ వాడి, ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచిన ఆపద్బాంధవుడని చెప్పారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 వేల మందికి ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ అందించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో 13,90,636 మంది బాలింతలు కేసీఆర్ కిట్ ద్వారా లబ్ది పొందారని, 6.84 లక్షల మంది గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు, 18,46,635 మంది మహిళలకు అమ్మ ఒడి పథకం అందించి స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ లేనంతగా, మహిళా సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించిందని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీడి కార్మికులకు తెలంగాణలో మాత్రమే పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. 15, 85, 088 మంది వితంతువులకు నెలకు రూ. 2016 చొప్పున ఈ ఏడాది ఇప్పటివరకు రూ. 20556.11 కోట్ల మేర పెన్షన్ రూపంలో అందించిందని, 143930 మంది ఒంటరి మహిళలకు రూ.1545.8 కోట్ల మేర పెన్షన్లు అందించిందని వివరించారు. తొర్రూరు మండలం 90 ఎస్ హెచ్ జి సంఘాలకు 8 కోట్లు, పెద్ద వంగర మండలం 70 ఎస్ హెచ్ జి సంఘాలకు 5 కోట్ల రూపాయలను బ్యాంకు లింకేజీల ద్వారా అందజేశామని, రెండు మండలాలకు 1.26 కోట్ల శ్రీనిధి రుణాలను, రాయపర్తి మండలం 354 స్వయం సహాక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 10,47,31,000/- రూపాయలను, శ్రీనిధిలో 66 స్వయం సహక సంఘాలకు 1,02,32,593/- రూపాయలను అందజేశామని అధికారులు తెలిపారు. అనంతరం పరిపాలనలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళా ప్రజా ప్రతినిధులను, అధికారులను, ఉద్యోగులను మంత్రి ఎంపీ కలెక్టర్లు శాశ్వత శిల్డు, ప్రశంస పత్రం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గత కొద్ది నెలలుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తొర్రూరు పెద్ద వంగర రాయపర్తి మండలాల్లో ఉచిత కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ కె శశాంక, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పర్సన్ ఉషా దయాకర్ రావు, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, సిడబ్ల్యుసి చైర్మన్ నాగవాణి, ఎంపిపీలు ఈదురు రాజేశ్వరి, తూర్పాటి చిన్న అంజయ్య,అనిమి రెడ్డి , జడ్పిటిసిలు జ్యోతిర్మయి మంగళపల్లి శ్రీనివాస్, రంగు కుమారు, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఏఎంసీ చైర్మన్ శాంత, జిల్లా స్థాయి అధికారులు సన్యాసయ్య, డి ఏ ఓ చత్రు నాయక్ , డి సి ఓ కుర్షిద్, డి ఈ ఓ రంగారావు ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజాల కల్పన, ఆర్డీవో రమేష్, తహసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు మహిళా సంఘాలు, ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

మనం

## మహబూబాబాద్

# బీఆర్ఎస్ రైతు ప్రభుత్వం

### – ఆపత్కాలంలో రైతులకు వెన్నుదన్ను కేసీఆర్
### – పంట నష్టపోయిన రైతులకు పరిహారం
### – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, జూన్ 13(మనం న్యూస్):** రైతులకు అన్ని విధాల సంక్షేమం అందిస్తూ వారిని రాజులుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, బీఆర్ఎస్ రైతు ప్రభుత్వమని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన అకాల వర్షాలలో నియోజకవర్గ వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతాంగానికి సంబంధించి అధికారులు అందించి నివేదిక ప్రకారం మంజూరైన రూ.1.65కోట్ల చెక్కును అధికారులు, ప్రజా ప్రతినిధులకు అందించారు. ఇందులో నియోజకవర్గంలోని దంతాలపల్లి మండలో పంట నష్టపోయిన 1042 మంది రైతులకు రూ.99.42లక్షలు, మరిపెడ మండలం 88మంది రైతులకు రూ.5.39లక్షలు, చిన్నగూడురు మండలం 11మంది రైతులకు రూ.56,250, కురవి మండలం 158మంది రైతులకు 9.95లక్షలు, డోర్నకల్ మండలం 80మంది రైతులకు రూ.7.82లక్షలు, నర్సింహుల పేట మండలం 382మంది రైతులకు రూ.43.29లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని నష్టపోయిన రైతులకు నగదు సకాలంలో చేరేలా చూడాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కృషిని వివరించాలన్నారు. గతంలో ఏ నాయకుడు కూడా కేసీఆర్ పాలనా దక్షత చూపలేదని, కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రధానంగా రైతుకు నేడు పెట్టుబడి నుంచి మొదలుకుని కొనుగోలు వరకు సాయం అందిస్తూ, నష్టపోయిన రైతాంగాన్ని సైతం ఆదుకుంటున్న మహానేత కేసీఆర్ అన్నారు. అటువంటి నాయకుడిని మరోమారు గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్, మున్సిపల్ చెర్పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ , నర్సింహపేట మండల నాయకులు టేకుల యాదగిరి రెడ్డి, దేవిందర్, సహాయ వ్యవసాయ సంచాలకులు కే శొభక్తిబాబు, వ్యవసాయ అధికారులు వీరాసింగి, ఎండీ. మంజూఖాన్, షేక్ జావిదీ, పీ. మురళి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, వీ. రామకృష్ణ, సందీప్, ఎం. విష్ణు, అవినాసి, చరణ్ తేజ వివిధ గ్రామల రైతులున్నారు.

## అంగన్వాడి టీచర్ బెస్తసంపూర్ణకి ఘనసన్మానం



**మరిపెడ ,జూన్13(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ బెస్త సంపూర్ణ కు ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డు పురస్కారం లభించింది. మంగళవారం శతాబ్ది ఉత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా 12వ రోజు డోర్నకల్ మండల కేంద్రంలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో వెయ్యి మందితో మహిళా సదస్సు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు మరిపెడ డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉత్తమ మహిళా అధికారం అభినందిస్తూ ప్రభుత్వం తరపున వారికి పురస్కార్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు చేశారని, కల్యాణ లక్ష్మి ఆరోగ్య, కేసీఆర్ కిట్టు, న్యూట్రిన్ కిట్టు ,ఆరోగ్య మహిళ తో,పాటు పోలీస్ శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. మహిళ ఉద్యోగులకు ప్రసతి సెలవులు పెంచి వారిని ఘనంగా సన్మానించుకోవడం తెలంగాణ ప్రభుత్వన్ని గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ డోర్నకల్ సిడిపిఓలు శిరిష, ఎల్లమ్మ, డ్వాక్రా సంఘాల మహిళలు అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.